84)రామక్రియ

ప|| అన్నిటా శ్రీహరిదాసుడగువానికి । కొన్ని దైవముల గొలువగ దగువా ||

చ|| విహితకర్మముసేసి వెదకేటిహరి నిట్టె । సహజమై కొలచేటిసరసునికి ।
గహనపుగర్మాలు కడమలైన నేమి । మహి గనకాద్రికి మరిపైడి వలెనా ||

చ|| పలుదానములకెల్ల బలమైన విట్టె । బలువుగ జేకొన్న భక్తునికిని ।
నెలకొని యాత డన్నియును జేసినవాడె । తెలిసి సూర్యుని జూడ దీపాలు వలెనా ||

చ|| వేదవేద్యుడు శ్రీవేంకటపతినామ- । మాదిగా బతియించే యధికునికి ।
ఆదైవచదువులు అఱచేతి వతనికి । మేదిని దిరుగాడ మెట్లు వలెనా ||